'ప్రతిదాన్ని ఆలోచించు.. తార్కికంగా పరిశీలించు'

యూరప్ చరిత్రలో దశలు (సుమారుగా)

- పురాతన యుగం- 400 సంవత్సరాల వరకు
- మధ్యయుగం- 400-1300 సంవత్సరాలు
- తొలి ఆధునిక యుగం-1300-1800 సంవత్సరాలు
- ఆధునిక యుగం- 1800 నుంచి ప్రస్తుతం వరకు
- సంస్కృతి అనే పదం మానవ కార్యకలాపాలకు సంబంధించి సాహిత్యం, సంగీతం, నృత్యం, చిత్రకళ, భవన నిర్మాణం, మతపరమైన నమ్మకాలు విజ్ఞాన శాస్త్రాన్ని కూడా సూచిస్తుంది.
- క్రీ.శ.1300-1600 మధ్య ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకున్న మార్పులు

1. ఇతర దేశాల నుంచి నేర్చుకోవడానికి ఆసక్తి కనబర్చడం
2. కొత్త విషయాలు నేర్చుకోవడానికి పాత సాహిత్యాన్ని పరిశీలించడం
3. ప్రతి వ్యక్తి ముఖ్యమని, ప్రత్యేకమని ప్రపంచంలో వారిని జీవించనివ్వాలని అర్థం చేసుకున్నారు
4. చిత్రకళ, శిల్పకళలో వ్యక్తులను ప్రకృతిని, పరిసరాలను వాస్తవిక అనుభూతులు, హావభావాలు చిత్రీకరించడానికి ప్రయత్నించింది.
5. పురాతన కాలంలో ఐరోపా రోమన్ సామ్రాజ్య ఆధీనంలో ఉండేది. ఆ కాలంలో రోమన్లు యూరప్‌లో అధిక భాగాన్ని టర్కీ, ఈజిప్ట్‌లను చాలా కాలం నియంత్రించారు.

పురాతన మధ్యయుగాల్లో యూరప్

- క్రీ.శ 400 (పురాతన యుగం) వరకు యూరప్ రోమన్ సామ్రాజ్య పెత్తనంలో ఉంది. సుదీర్ఘ కాలం పాటు యూరప్, టర్కీ, ఈజిప్ట్‌లను రోమన్ సామ్రాజ్యం నియంత్రించింది. రోమ్, అలెగ్జాండ్రియా వంటి మహానగరాలుండేవి.
- గ్రీకులు అభివృద్ధి చేసిన సంస్కృతిని పాలకులు ముందుకు తీసుకెళ్లారు. గ్రీసుకు చెందిన తాత్వికులు సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, గణిత శాస్త్రవేత్తలైన యూక్లిడ్, పైథాగరస్ వంటి వారి పేర్లు తెలియనివారు ఉండరు. సోక్రటీస్ గొప్ప ఆలోచనాపరుడు. ప్రతిదాన్ని ఆలోచించమని, తార్కికంగా పరిశీలించమని యువతను ప్రోత్సహించాడు.
- రోమన్లు భారతదేశంలో వ్యాపారం చేశారు. రోమన్ నాణేలు పెద్ద సంఖ్యలో భారత పురాతన నగరాల్లో లభించాయి.
- గ్రీకులు, రోమన్లు భారతీయ కళను వాయవ్య ప్రాంతంలో గణనీయంగా ప్రభావితం చేశారు. గ్రీకు రోమన్ సమాజాలు బానిసల దోపిడీపై ఆధారపడ్డాయి. యుద్ధంలో పట్టుబడిన వారిని బంధీలను చేసి బానిసలుగా అమ్మేవారు. వీరు వ్యవసాయ భూముల్లో, గనుల్లో, కర్మాగారాల్లో, ఇళ్లల్లో పనిచేసేవారు.
- క్రీ.శ 400 సం.లో రోమన్ సామ్రాజ్యం పతనమైన తర్వాత పశ్చిమ యూరప్‌లో పెద్ద సామ్రాజ్యాలు ఏర్పడలేదు.
- ఈ కాలంలో ఐరోపా పట్టణాలు కూడా అంతరించగా ప్రజలు గ్రామాలకు తమ నివాసాలను మార్చుకున్నారు.
- ఫ్యూడలిజం అనే సామాజిక వ్యవస్థ యూరప్‌లో ఆధిపత్యం వహించింది. ఫ్యూడలిజంలో రాజకీయ అధికారం సైనిక భూస్వాముల చేతుల్లో ఉండేది.
- రైతులను బానిసలుగా చూసేవారు. వీరు భూస్వాములపై ఆధారపడేవారు. వీరు భూస్వాములకు అనేక రకాల సేవలు చేయాలి.
- ప్రభువులు నిరంతరం ఒకరితో ఒకరు పోరాడుతూ యుద్ధాలు చేసేవారు. దీని వల్ల రైతాంగం అభద్రతకు గురైంది.
- చిన్న ప్రభువులు పెద్ద ప్రభువులకు సహాయం చేయాలి. ప్రతిగా పెద్ద ప్రభువులు చిన్నవారికి సహకరిస్తారు. ఇది పరస్పర ఆధారం, ఆధిపత్యాలతో కూడి ఉంది.
- మొదటి శతాబ్దం (క్రీ.శ. 100) రోమన్ సామ్రాజ్యంలో క్రైస్తవం అతిపెద్ద మతంగా అవతరించింది. ప్రజల మతం, సంస్కృతిపై రోమన్ క్యాథలిక్ చర్చి ఆధిపత్యం వహించింది.
- భూస్వాములు రైతులను తమ ఆధీనంలో ఉంచుకొని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. రోమన్ క్యాథలిక్ చర్చి ప్రజలను ఆలోచించవద్దని, మత గురువులు చెప్పింది నమ్మమని ఒత్తిడి చేసేది.
- భౌతిక ప్రపంచం బదులు స్వర్గం, దేవుడు, సాధువుల గురించి ఆలోచించడాన్ని చర్చి ప్రోత్సహించింది.

ఆసియాలో మధ్యయుగం

- అరేబియా, పర్షియా, ఇరాక్, ఉత్తర ఆఫ్రికాల్లో కొత్త మతం ఇస్లాం వ్యాప్తి చెందింది. క్రీ.శ 13వ శతాబ్దం నాటికి ఉత్తర భారతదేశంలో తురుష్కపాలన ఏర్పడింది.

డీఎస్సీ ప్రత్యేకం
చరిత్ర

- చైనా, భారతదేశం, ఇరాన్, ఆఫ్రికా, యూరప్ వంటి సంస్కృతుల సంగమ ప్రదేశంలో అరబ్బులు రాజ్యాన్ని స్థాపించారు.
- అరబ్బులు ఇతర ప్రాంతాల నుంచి పుస్తకాలు కొత్త ఆలోచనలను తెచ్చుకున్నారు. ఆయా భాషల్లోని గ్రంథాలను అరబ్బీలోకి అనువాదం చేశారు. ఖండాంతర రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసి ఇటలీ, చైనా, భారతదేశాలతో వ్యాపారం చేశారు.
- 1550కి ముందు ముస్లింలు టర్కీ, ఇరాన్‌ల్లో మూడు పెద్ద రాజ్యాలు స్థాపించారు.

తొలి ఆధునిక యుగారంభం

- 1300 తర్వాత పరిస్థితి మారింది. భూస్వాములు రైతులు, చర్చి నియంత్రణపై ప్రజలు తిరగబడ్డారు.
- 1381లో ఇంగ్లండ్‌లో రైతాంగం తిరుగుబాటుతో కట్టు బానిసత్వం అంతమైంది. భూస్వాములు, చర్చి ఆధిపత్యం క్షీణించి ప్రజలు స్వేచ్ఛను అనుభవించారు.
- ఐరోపాలో పట్టణీకరణ, వాణిజ్యాల వల్ల లాభపడిన దేశాల్లో ఇటలీ మొదటిది. ఇక్కడ అనేక కొత్త పట్టణాలు, నగరాలు ఏర్పడ్డాయి. వీటిలో ఫ్లోరెన్స్, వెనిస్ నగరాలు, గణ రాజ్యాలు ఇతర రాజ్యాలు యువరాజులు పాలించేవారు.
- వెనిస్, జెనోవా నగరాల్లో చర్చి ఫ్యూడల్ భూస్వాముల ప్రభావం లేని నగరాలు, పాలనలో ధనిక వ్యాపారులు, బ్యాంకర్లు ముఖ్య పాత్ర వహించారు. ఈ నగరాల్లో పౌరుడిగా ఉండటాన్ని గర్వంగా భావించేవారు. ఇది పౌరసత్వం అనే భావనకు దారి తీసింది.

- కళాకారులు, వాస్తు శిల్పులను ధనవంతులు ఆహ్వానించేవారు. వారిని పోషించిన వారిలో పోప్, బిషప్, కార్డినల్‌లు కూడా ఉండటం విశేషం.

మానవతావాదం

- వ్యాకరణం, తర్కం, కవిత్వం, తత్వశాస్త్రం, చరిత్రకు సంబంధించి పురాతన పుస్తకాలను చదవటాన్ని మానవతావాదం లేదా మానవతావాద అధ్యయనాలుగా పేర్కొంటారు.
- 1300 కంటే కొంత ముందు కాలం నుంచి యూరప్‌కు చెందిన పండితుల్లో ప్రాచీన లాటిన్, గ్రీస్ సాహిత్యం చదివే అధ్యాయం మొదలైంది. ఈ పండితులు పురాతన లాటిన్ సాహిత్యం చదివారు. భాషను సరిగా సమర్థంగా ఉపయోగించడంలో క్రమపద్ధతిలో ఆలోచించడానికి ఇది దోహదం చేస్తుందని వారు భావించారు.
- ఇటలీలో పెట్రార్క్ తొలి మానవతావాదుల్లో ఒకరు.

పెట్రార్క్ అభిప్రాయాలు

1. తమ దేశ ప్రజలు భాషను సరిగా ఉపయోగించడం లేదు.
2. పురాతన గ్రంథాలు భాషను సరిగా ఉపయోగించడానికి, సరిగా రాయడానికి, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, మెదడుకు శిక్షణ ఇవ్వడానికి దోహదపడతాయి.

- వీరు మధ్యయుగాలనాటి పండితుల వలె మరణానంతర జీవితం పట్ల ఆసక్తి చూపలేదు. వీరు ఈ ప్రపంచాన్ని ప్రభావితం చేసే ప్రకృతి, విజ్ఞాన శాస్త్రం, కళలు వంటి వాటిని ముఖ్యంగా భావించారు.
- 1453లో కాన్‌స్టాంట్‌నోపుల్‌ను ఒట్టోమాన్ సామ్రాజ్యం (టర్కీ) సుల్తాన్ మహ్మద్-2 ఆక్రమించడంతో గ్రీకు పండితులు ఇటలీ వెళ్లిపోయారు. వీరు తమతో పాటు పురాతన గ్రీకు పుస్తకాలు తీసుకెళ్లారు.
- ప్లేటో, అరిస్టాటిల్ వంటి రచయితల పురాతన గ్రీకు పుస్తకాలను చదవడం మానవతావాద అధ్యయనాల్లో ముఖ్యాంశంగా మారింది. రాయడం, ఉపన్యసించడం వంటి నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని మానవతావాదులు నమ్మారు. వీరు పాఠశాలలు నెలకొల్పారు. పాత పుస్తకాలను పెద్ద సంఖ్యలో ప్రచురించారు. లాటిన్, గ్రీకు వంటి పురాతన భాషలు కాకుండా ఇటాలియన్, ఇంగ్లిష్ వంటి భాషలతో రాయడాన్ని ప్రోత్సహించారు.
- మానవతావాదం ముందు కాలంలో అధ్యయనాలు ప్రధానంగా మతపరమైన అంశాలపై ఉండి, చర్చి అభిప్రాయాలకు భిన్నమైన వాటిని ప్రకటించటానికి పండితులు భయపడేవారు. ప్రస్తుతం అధ్యయనాలు మానవులకు సంబంధించిన అంశాల మీద వారి జీవితాలు, ప్రేమలు, వారి ఆలోచనలు, రాజకీయ వ్యవస్థలు, వారి ఆర్థిక జీవితాల మీద దృష్టి కేంద్రీకరించాయి.
- చర్చిపై ఆధారపడిన పండితులు కూడా చర్చి అభిప్రాయాలకు వ్యతిరేకంగా రాశారు.
- 'వెల్ల'అనే లాటిన్ పండితుడు కాన్‌స్టాంటిన్ చక్రవర్తి చర్చికి అధికారిలిచ్చాడన్న పత్రాలను అధ్యయనం చేసి, చర్చి తన పరిస్థితిని మెరుగుపరచుకోవడానికి దొంగ పత్రాలను సృష్టించిందని నిరూపించాడు.

నెదర్లాండ్స్‌కు చెందిన ప్రఖ్యాత మానవతావాది ఎరాస్మస్ అధ్యయన ప్రధానాంశాలు

1. తొలి గ్రీక్ క్రైస్తవుల రచనలపై బైబిల్‌లోని దోషాలను ఎత్తి చూపాడు
2. చర్చి చేసిన బైబిల్ అనువాదంలోని దోషాలను ఎత్తి చూపాడు
3. చర్చి విధానాలు మూఢనమ్మకాలపై ఆధారపడి ఉన్నాయని తెలిపాడు

- మాకియవెల్లి 1513 యువరాజు (ది ప్రిన్స్) అనే గ్రంథం రాశాడు.

1. అందులో అతను పాలకులు నీతి నైతికత వంటి వాటిని పట్టించుకోకుండా నిరంకుశాధికారాన్ని ఎలా స్థాపించాలో వివరించాడు.
2. ది ప్రిన్స్ గ్రంథంలో ఆనాటి నిజ రాజకీయాలను వివరించాడు.

కళాకారులు- వాస్తవిక వాదం

- చిత్రకళ, శిల్పకళ వంటి దృశ్యకళలో వాస్తవిక వాదం అవతరించింది. కళాకారులు పురాతన గ్రీక్ రోమన్ కళలు, భవన నిర్మాణాలను అధ్యయనం చేసి వాటి నుంచి స్ఫూర్తి పొందారు. తమ చుట్టుపక్కల ప్రకృతిని, ప్రజలను, ప్రదేశాలను పరిశీలించి యథాతథంగా చిత్రీకరించడానికి ప్రయత్నించారు.
- మత సంబంధమైన దృశ్యాలను, కొన్ని ఆదర్శ రూపాలకు అనుగుణంగా మనుషులను చిత్రించడానికి మతపర కళలు ప్రాధాన్యతనిచ్చాయి. కొన్ని వందల సంవత్సరాల క్రితం స్త్రీ, పురుషుల శిల్పాలు కచ్చితంగా చేయగల సంప్రదాయ నైపుణ్యాన్ని ఇటలీ శిల్పులు కొనసాగించారు.
- చైనా, పర్షియా చిత్రకారులు ఉపయోగించిన గాఢమైన రంగులు, దుస్తులు వీరిని ప్రభావితం చేశాయి.
- శిల్పాల్లో కచ్చితత్వం, వాస్తవికత కోసం లియోనార్డో డావిన్సీ వంటి కళాకారులు శరీర నిర్మాణ శాస్త్రాన్ని అధ్యయనం చేశారు.
- పడువా విశ్వవిద్యాలయంలో వైద్య ఆచార్యుడైన బెల్జియంకు చెందిన ఆండ్రియన్ వెసాలియన్ (1514-1564) లోపలి శరీర భాగాలను, వ్యవస్థలను అధ్యయనం చేయడానికి మనిషి శరీర భాగాన్ని కోసి శరీర ధర్మశాస్త్ర ఆధునిక అధ్యయనానికి నాంది పలికారు. ఈ విధంగా మానవ శరీరాన్ని కోసిన మొదటి వ్యక్తి ఇతనే.
- శరీర నిర్మాణ శాస్త్రం, రేఖాగణితం, భౌతిక శాస్త్రాలతో పాటు అందానికి చెందిన బలమైన భావన ఇటలీ కళలకు ప్రత్యేకత సమకూర్చింది. దీన్ని యదార్థవాదంగా వ్యవహరించారు.
- 16వ శతాబ్దంలో ఇటలీ సంస్కృతిని తెలిపేలా అల్బ్రెట్ డ్యురర్ (1471-1528) ప్రార్థించే చేతులు అనే చిత్రం చిత్రీకరించాడు.
- 'కళ ప్రకృతిలో ఇమిడి ఉంది. దాన్ని వెలికి తీయగలిగిన వారికి అది అందుతుంది. జీవితానికి ఎంత దగ్గరగా మీ కళ ఉంటే అది అంత బాగా ఉంటుంది. ఏ వ్యక్తి తన ఊహ ద్వారా అందమైన బొమ్మను వేయలేడు. జీవితం నుంచి అధ్యయనం చేసి మెదడులో బాగా ముద్రించుకుని ఉంటే తప్ప'- అల్బ్రెట్ డ్యురర్.
- చిత్రంలో లోతు కూడా తెలిసేటట్లు చిత్రించే విధానం, దగ్గరగా ఉన్నవాటిని పెద్దవిగా, దూరంగా ఉన్నవాటిని చిన్నగానూ చూపించే విధానాన్ని 'దృగ్గోచరం' అంటారు.
- లియోనార్డో డావిన్సీ (1452-1519) మొనా లిసా, లాస్ట్ సప్పర్ అనే బొమ్మలు వేశాడు. ఇతడు ఎగురుతున్న పక్షులను అధ్యయనం చేసి ఎగిరే యంత్రం నమూనాని తయారు చేశాడు.
- ఇతడు 'లియోనార్డో డావిన్సీ ప్రయోగాల శిష్యుడు' అని సంతకం చేసేవాడు. చిత్రకారులు ఆయిల్ పెయింట్లు ఉపయోగించి ప్రకాశవంతమైన చిత్రాలు గీశారు.
- ఫ్యూడల్ కాలంలో చర్చి పోత్సహించిన కళల స్వభావం
- మతపరమైన అంశాల చిత్రీకరణ
- ఆదర్శ రూపాలకు అనుగుణంగా మనుషులు వస్తువులను చిత్రీకరించడం
- చుట్టూ ఉన్న వాస్తవిక అంశాల కంటే ఆదర్శాలను ప్రతిబింబించే విధంగా కళలుండేవి

పునరుజ్జీవన కాలంనాటి కళ స్వభావం

- పరిసరాలలో అంశాలను చిత్రీకరించేవారు
- గ్రీకు రోమన్ సాహిత్యంలోని మానవుని భావనలను బొమ్మలుగా వేసేవారు
- చర్చికి చెందిన పోప్ ఇతర నాయకులు ఈ వర్గానికి చెందిన మైకెలాంజిలో, రాఫెల్ వంటి కళాకారులను అందించారు
- పునరుజ్జీవన కాలం నాటి కళాకారులు పేదల జీవితాల పట్ల, వారి వ్యథల పట్ల ఎటువంటి ఆసక్తి కనపరచలేదు. దీనికి విరుద్ధంగా ధనికులు, శక్తివంతులుగా తమ కళలో చిత్రీకరించడానికి ఆసక్తి చూపారు.

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

మేనేజ్‌లో...

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** కన్సల్టెంట్
- **విభాగాలు:** డాక్యుమెంటేషన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 2
- **వెబ్‌సైట్:** https://www.manage.gov.in

ఎన్‌టీపీసీలో..

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** షిఫ్ట్ చార్జీ ఇంజినీర్స్, ఎగ్జిక్యూటివ్, హెడ్ ఆఫ్ మెయింటెనెన్స్
- **విభాగాలు:** జీఎస్ఎస్ సేఫ్టీ, కంట్రోల్ రూమ్ ఆపరేషన్స్, ప్రాసెస్ ఇంజినీరింగ్-కెమికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 9
- **వెబ్‌సైట్:** www.ntpc.co.in

సోలార్ ఎనర్జీలో...

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** ఏజీఎం, డీజీఎం, మేనేజర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 28
- **వెబ్‌సైట్:** https://www.seci.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: విద్యాదృక్పథాలు,

పోటీ పరీక్షల ప్రత్యేకం: కరెంట్ ఆఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

డీఎస్సీ, గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర సంస్కృతి

కుతుబ్ షాహీల బంగారు నాణెం పేరు ఏమిటి?

1. **కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
   ఎ. శ్రీగిరి 'ప్రథమ కవి' అనే బిరుదును తీసుకున్నాడు
   బి. ఎర్రన 'ప్రబంధ పరమేశ్వర' అనే బిరుదును కలిగి ఉన్నాడు
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) పై రెండూ కావు
2. **కింది వాటిని జతపరచండి.**
   రాజులు ఆస్థాన కవులు
   ఎ. మొదటి అనవోతా నాయకుడు 1. నాగ నాథుడు
   బి. రెండవ సింగమ నాయకుడు 2. విశ్వేశ్వరుడు
   సి. ప్రోలయ వేమారెడ్డి 3. శ్రీగిరి
   డి. ముప్ప భూపతి 4. మడికి సింగన
   1) ఎ-1, బి-2, సి-4, డి-3
   2) ఎ-1, బి-2, సి-3, డి-4
   3) ఎ-3, బి-4, సి-1, డి-2
   4) ఎ-4, బి-3, సి-2, డి-1
3. **జతపరచండి.**
   రాజ్యాలు రాజధానులు
   ఎ. పద్మనాయక రాజ్యం 1. రేఖపల్లి
   బి. రెడ్డి రాజ్యం 2. గుల్బర్గా
   సి. బహమనీ సుల్తానత్ 3. దేవరకొండ, రాచకొండ
   డి. ముసునూరి నాయక రాజ్యం 4. అద్దంకి, కొండవీడు
   1) ఎ-3, బి-4, సి-2, డి-1
   2) ఎ-1, బి-2, సి-3, డి-4
   3) ఎ-4, బి-3, సి-2, డి-1
   4) ఎ-2, బి-1, సి-3, డి-4
4. **రాజులు వారి శాసనాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
   1) కాపయ నాయకుడు - వరంగల్ కోట శాసనం
   2) మొదటి అనవోతా నాయకుడు - ఐనవోలు శాసనం
   3) వేద నాయకుడు - సింహాచల శాసనం
   4) మాదా నాయకుడు - ఉమామహేశ్వర శాసనం
5. **రెడ్డి - నాయక యుగానికి చెందిన కవులు వారి బిరుదులను జతపరచండి.**
   రాజ్యాలు రాజధానులు
   ఎ. గౌరన 1. శంభుదాసుడు
   బి. మడికి సింగన 2. సరస సాహిత్య లక్షణ చక్రవర్తి
   సి. ఎర్రన 3. శృంగార రసకళాశ్రీతవిబోధనుడు
   డి. శాకల్య భట్టు 4. చతుర్భాష కవితా పితామహుడు
   1) ఎ-4, బి-3, సి-1, డి-2
   2) ఎ-1, బి-2, సి-3, డి-4
   3) ఎ-4, బి-3, సి-2, డి-1
   4) ఎ-2, బి-3, సి-1, డి-4
6. **జతపరచండి.**
   ఎ. కుమారగిరి రెడ్డి 1. రత్న పాంచాలిక
   బి. కాటమ వేమారెడ్డి 2. సంగీత చింతామణి
   సి. పెద కోమటి వేమారెడ్డి 3. కుమారగిరి రాజీయం
   డి. రెండో సింగమ నాయకుడు 4. వసంత రాజీయం
   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-3, బి-1, సి-4, డి-2
   3) ఎ-4, బి-3, సి-2, డి-1
   4) ఎ-2, బి-3, సి-1, డి-4
7. **కింది వాటిలో బమ్మెర పోతన రచనలను గుర్తించండి.**
   ఎ. నిరోష్ట్య రామాయణం
   బి. నారాయణ శతకం
   సి. వీరభద్ర విజయం
   డి. భోగినీ దండకం
   1) ఎ, బి, సి, డి 2) సి, డి
   3) బి, సి, డి 4) ఎ, బి
8. **జతపరచండి.**
   రాజులు బిరుదులు
   ఎ. మొదటి అనవోతా నాయకుడు 1. సోమకుల పరుశురామ
   బి. రెండో సింగమ నాయకుడు 2. సర్వజ్ఞ
   సి. పెదకోమటి వేమారెడ్డి 3. ఖడ్గ నారాయణ
   డి. కాపయ నాయకుడు 4. ఆంధ్ర సురత్రాణ
   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-2, బి-1, సి-4, డి-3
   3) ఎ-4, బి-3, సి-2, డి-1
   4) ఎ-1, బి-3, సి-2, డి-4
9. **కింది వాటిని జతపరచండి.**
   కవులు రచనలు
   ఎ. కొరవి గోపరాజు 1. రాఘవీయం
   బి. మాదా నాయకుడు 2. సింహాసనద్వాత్రింశిక
   సి. విశ్వేశ్వరుడు 3. చమత్కార చంద్రిక
   డి. వేదాంత దేశికుడు 4. సుభాషిత నీతి
   1) ఎ-2, బి-1, సి-3, డి-4
   2) ఎ-3, బి-2, సి-4, డి-1
   3) ఎ-1, బి-2, సి-3, డి-4
   4) ఎ-4, బి-3, సి-2, డి-1
10. **కింది వాటిని జతపరచండి.**
    కవులు కావ్యాలు
    ఎ. బమ్మెర పోతన 1. నారాయణ శతకం
    బి. శ్రీగిరి 2. నవనాథ చరిత్ర
    సి. వేదాంత దేశికుడు 3.రహస్య సందేశం
    డి. శాకల్య భట్టు 4. అవ్యయ సంగ్రహం
    1) ఎ-3, బి-1, సి-4, డి-2
    2) ఎ-4, బి-2, సి-3, డి-1
    3) ఎ-1, బి-2, సి-3, డి-4
    4) ఎ-4, బి-3, సి-2, డి-1
11. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
    ఎ. ముసునూరి రాజ్య స్థాపకుడు ప్రోలయ నాయకుడు
    బి. ప్రోలయ నాయకుడి విలాస తామ్ర శాసనం కాకతీయ రాజు రెండో ప్రతాప రుద్రుడి ఆత్మహత్య గురించి తెలుపుతుంది
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) ఎ, బి సరికావు
12. **దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకే కాలంలో స్థాపించిన రాజ్యాలను గుర్తించండి.**
    ఎ. విజయనగర సామ్రాజ్యం
    బి. బహమనీ రాజ్యం
    సి. కాకతీయ సామ్రాజ్యం
    డి. కుతుబ్ షాహీ రాజ్యం
    1) ఎ, బి 2) ఎ, సి
    3) బి, సి 4) సి, డి
13. **బహమనీ సుల్తాన్‌లకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
    ఎ. మొదటి మహమ్మద్ షా 1. ఖగోళ పరిశోధన శాల నిర్మాత
    బి. రెండో మహమ్మద్ షా 2. ప్రజా కంఠకుడైన రాజు
    సి. హుమాయూన్ బహమనీ 3. రెండో అరిస్టాటిల్ బిరుదాంకితుడు
    డి. తాజుద్దీన్ ఫిరోజ్ షా బహమనీ 4. ఆధ్యాత్మిక జీవనం గడిపిన రాజు
    1) ఎ-3, బి-2, సి-1, డి-4
    2) ఎ-4, బి-3, సి-2, డి-1
    3) ఎ-1, బి-2, సి-3, డి-4
    4) ఎ-1, బి-2, సి-4, డి-3
14. **కింది వారిలో ఏ రాజు సమాధి తాజ్‌మహల్‌ను పోలి ఉంది?**
    1) రెండో ఇబ్రహీం ఆదిల్ షా
    2) మహమ్మద్ ఆదిల్ షా
    3) అహమ్మద్ నిజాం షా
    4) నిజాం షా బహమనీ
15. **బహమనీ సుల్తానుల కాలంనాటి అధికారులు వారి విధులను జతపరచండి.**
    ఎ. ఖర్బక్ 1. అశ్వ దళాధిపతి
    బి. అఖుర్ బేక్ 2. న్యాయ శాఖాధిపతి
    సి. సదర్ జహాన్ 3. ఆయుధగారాధిపతి
    డి. వజీర్ అష్రఫ్ 4. విదేశాంగ మంత్రి
    1) ఎ-3, బి-1, సి-2, డి-4
    2) ఎ-1, బి-2, సి-3, డి-4
    3) ఎ-2, బి-3, సి-1, డి-4
    4) ఎ-4, బి-3, సి-2, డి-1
16. **బహమనీ సుల్తానులు విజయనగర రాజులతో చేసిన యుద్ధాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
    ఎ. మొదటి మహమ్మద్ షా 1. మొదటి బుక్కరాయలు
    బి. మొదటి అహ్మద్ షా 2. రెండో దేవరాయలు
    సి. తాజుద్దీన్ ఫిరోజ్ షా బహమనీ 3. మొదటి దేవరాయలు
    డి. అల్లావుద్దీన్ హసన్ బహమనీ షా 4. మొదటి హరిహర రాయలు
    1) ఎ-4, బి-3, సి-2, డి-1
    2) ఎ-3, బి-2, సి-4, డి-1
    3) ఎ-1, బి-4, సి-2, డి-3
    4) ఎ-1, బి-2, సి-3, డి-4
17. **ప్రపంచంలోనే రెండో అతిపెద్ద గుమ్మటాన్ని కలిగి ఉన్న మహమ్మద్ ఆదిల్ షా సమాధి గోల్ గుంబజ్ ఏ ప్రాంతంలో ఉంది?**
    1) బీహార్ 2) బీజాపూర్
    3) బీదర్ 4) గుల్బర్గా
18. **బహమనీ సుల్తాన్ మొదటి అహ్మద్ షా తో జరిగిన యుద్ధంలో ఓడిపోయి, గోల్కొండ కోటతో పాటు మరెన్నో కోటలను, గుర్రాలను, ఏనుగులను సమర్పించుకున్న రాజు?**
    1) మొదటి అనవోతా నాయకుడు
    2) రెండో సింగమ నాయకుడు
    3) కాపయ నాయకుడు
    4) ప్రోలయ నాయకుడు
19. **విజయనగర, బహమనీ రాజ్యాల మధ్య యుద్ధాలకు కారణమైన సారవంతమైన ప్రాంతం ?**
    1) కృష్ణా - తుంగభద్ర అంతర్వేది
    2) కృష్ణా - గోదావరి అంతర్వేది
    3) కృష్ణా - మూసీ అంతర్వేది
    4) కృష్ణా - మాలప్రభ అంతర్వేది
20. **కింది వాటిలో గోల్కొండకు ఉన్న ఇతర పేర్లు?**
    ఎ. భగీరథి బి. మంగళవారం
    సి. మహమ్మద్ నగర్ డి. సుల్తాన్ పూర్
    1) ఎ, బి, సి 2) బి, సి, డి
    3) ఎ, సి, డి 4) బి, డి
21. **కింది వాటిలో మొహమ్మద్ కులీ కుతుబ్‌షా చేపట్టిన నిర్మాణం కానిది?**
    1) పురానా పూల్ వంతెన
    2) దారుల్ షిఫా 3) జామా మసీద్
    4) చార్మినార్
22. **కింది వాటిలో ఏ కట్టడాన్ని ప్లేగు వ్యాధితో మరణించిన వారి జ్ఞాపకార్థం కుతుబ్ షాహీ రాజులు నిర్మించారు?**
    1) గోల్కొండ 2) చార్మినార్
    3) ఫలక్‌నుమా ప్యాలెస్
    4) పురానా పూల్ వంతెన
23. **కుతుబ్‌షాహీల కాలంనాటి ప్రధాన వర్తక కేంద్రాలను, వాటి ప్రాముఖ్యతలను జతపరచండి.**
    ఎ. నర్సాపురం 1. వజ్రాల గనులు
    బి. మచిలీపట్నం 2. నౌక నిర్మాణ కేంద్రం
    సి. కొల్లూరు 3. కలంకారి వస్త్రాలు
    డి. పులికాట్ 4. సురేకారం
    1) ఎ-1, బి-2, సి-3, డి-4
    2) ఎ-1, బి-4, సి-2, డి-3
    3) ఎ-2, బి-3, సి-1, డి-4
    4) ఎ-4, బి-3, సి-2, డి-1
24. **కుతుబ్‌షాహీల కాలంలో గోల్కొండను సందర్శించిన విదేశీ యాత్రికుల నేపథ్యాలకు సంబంధించి సరికాని జతను గుర్తించండి.**
    1) నికోలావో మనుచి - ఇటలీ వైద్యుడు
    2) జీన్ బాప్టిస్ట్ టావెర్నియర్ - ఇంగ్లండ్ దేశపు వజ్రాల వ్యాపారి
    3) జీన్ డె థెవెనోట్ - ఫ్రెంచ్ యాత్రికుడు
    4) ఫ్రాంకోయిస్ బెర్నియర్ - ఫ్రెంచ్ వైద్యుడు
25. **కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
    ఎ. కుతుబ్ షాహీ రాజుల్లో అబ్దుల్లా కుతుబ్ షా మాత్రమే రాగి నాణేలను ముద్రించాడు
    బి. కుతుబ్ షాహీల బంగారు నాణెం పేరు 'హొన్ను'
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) పైరెండూ కావు

జవాబులు

1.3	2.2	3.1	4.1
5.4	6.3	7.3	8.4
9.1	10.3	11.3	12.1
13.2	14.1	15.1	16.4
17.2	18.3	19.1	20.1
21.1	22.2	23.3	24.2
25. 2			

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్